TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : సంచిక : 38 30- 4 - 2024 మంగళవారం పేజీలు : 6 వెల.4/-

## హస్తం గూటికి గుత్తా కుమారుడు

- కొంతకాలంగా బీఆర్ఎస్‌కు దూరంగా..
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పార్టీ విడతారని ఊహాగానాలు
- ఆకస్మికంగా కాంగ్రెస్‌లోకి ఆయన కుమారుడు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్



**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని వీడి మరో నేత హస్తం గూటికి చేరారు. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నేడు అమిత్ ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీని కలిశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు గుత్తా అమిత్. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో అమిత్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ , డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ ఎస్ అధిష్ఠానం తీరుపై ఫైర్

ఇటీవల కాలంలో గుత్తా సుఖేందర్ కూడా పార్టీపై ధిక్కార స్వరం వినిపించారు. అధినేత కేసీఆర్, నాయకుల తీరును తూర్పారబట్టారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ అపాయింట్‌మెంట్ కోసం ఆరు నెలలు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని, తనకే అలాంటి పరిస్థితి ఏర్పడిందంటే మిగతా వారి పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. నేతలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఓటమిపై ఇప్పటి వరకు సమీక్ష చేయలేదని మండిపడ్డారు.. దీంతో ఆయన కూడా పార్టీ మారుతారన్న ప్రచారం జరిగినప్పటికీ ఆయన దానిని కొట్టిపడేశారు. కాని ఆయన కుమారుడు కాంగ్రెస్‌లో చేరారు.

## ప్రచారానికి తమిళి 'సై'



హైదరాబాద్ బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసేందుకు తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై నేడు హైదరాబాద్ కు చేరుకున్నారు.. చెన్నై నుంచి హైదరాబాద్ కు చేరుకున్న ఆమెకు రైల్వే స్టేషన్ లో బిజెపి నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. కాగా, పది రోజులకు పైగా ఆమె ఇక్కడే ఉండి ప్రచారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆమెతో పాటు తమిళనాడు బీజేపీకి చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఇది ఇలా ఉంటే తెలంగాణ గవర్నర్‌గా రిజైన్ చేసిన ఆమె తమిళనాడులోని చెన్నై సౌత్ లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగారు.. ఇక్కడ మొదటి దశలోనే ఎన్నికలు పూర్తి కావడంతో ఆమె తెలంగాణలో ఎన్నికల ప్రచారం కోసం రంగంలోకి దిగారు.



## ఒక్కరు కాదు.. ఇద్దరు!

- ఒక్క నియోజకవర్గానికి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు
- స్వాతంత్ర్యం అనంతరం ఎన్నికల్లో అమలు
- ఒకే స్థానంలో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ
- తొలి రెండు సార్వత్రిక ఎన్నికల్లో ఇదే తీరు..
- 1961 ఎన్నికల నుంచి మారిన తీరు
- అప్పటి నుంచి ప్రస్తుత రిజర్వేషన్లు అమల్లోకి..

ఏదైనా నియోజకవర్గానికి ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా ఒక్కరే ఉంటారు. ఆ నియోజకవర్గం మొత్తానికి ఆ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తారు. కానీ ఒక లోక్‌సభ స్థానానికి ఇద్దరు.. ముగ్గురు ఎంపీలు కూడా ఉంటారని ఎవరైనా అంటే.. వారికి పాలిటిక్స్ పై బొత్తిగా అవగాహన లేదనుకుంటారు. కానీ ఒకప్పుడు ఒక్క నియోజకవర్గానికి ఒకేసారి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు కూడా ఉండేవారు. 1961లో రద్దయ్యే దాకా ఇది కొనసాగింది.

**• రిజర్వేషన్ లొల్లి..**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉండేవి. సామాజిక వర్గాల వారీ పరిస్థితులపై తీవ్ర చర్చ కొనసాగేది. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలను వారికే రిజర్వ్ చేయాలన్న డిమాండ్లు వచ్చాయి. అయితే అప్పటికే రాజకీయాల్లో ముందంజలో ఉన్న అగ్రవర్ణాలు మొదట్లో దీనికి ఒప్పుకోలేదు. దీంతో అలాంటి నియోజకవర్గాల్లో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ.. కలిపి ఇద్దరు ఎంపీలు ఉండేలా ఏర్పాటు చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ముగ్గురు ఎంపీలూ కూడా ఉండే పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి రెండు సాధారణ ఎన్నికల్లో ఇది కొనసాగింది.

**• తొలి ఎన్నికల్లో...**

మొట్టమొదటి ఎన్నికల సమయంలో లోక్సభలో 400 స్థానాలున్నాయి. వీటిలో 314 స్థానాలకు ఒక్క ఎంపీ ఉండగా, 86 నియోజకవర్గాలకు ఒక జనరల్, మరొక షెడ్యూల్ కులాల ప్రతినిధి చొప్పున ఇద్దరేసి ఎంపీలు ఎన్నికయ్యారు. ఇలా ఇద్దరు ఎంపీలున్న నియోజకవర్గాలు యూపీలో 17, నాటి మద్రాసు రాష్ట్రంలో 13, బిహార్లో 11, బాంబేలో 8 ఉన్నాయి. పశ్చిమబెంగాల్లోని నార్త్ బెంగాల్ నియోజకవర్గానికయితే ఏకంగా ముగ్గురు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు!

1957లో.. సీట్ల పునరివభజన అనంతరం 1957 సార్వత్రిక ఎన్నికల్లో 494 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ఇద్దరు ఎంపీల స్థానాలు 57కు తగ్గాయి.

**• రెండో ఎన్నికలో తగ్గిన సంఖ్య**

రెండో ఎన్నిక జరిగిన 1957లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు పార్లమెంటు స్థానాల సంఖ్య 400 నుండి 494కి పెరిగింది. 1957 నాటికి ద్విసభ్య ఎంపీల నియోజకవర్గాల సంఖ్య తగ్గింది. ఎందుకంటే 1952లో ద్విసభ్య నియోజకవర్గాల్లో కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అందుకనే సమస్యలు తలెత్తిన నియోజకవర్గాలను సింగిల్ ఎంపీ నియోజకవర్గంగా మార్చారు. వీటిలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్లో 18, ఆంధ్రప్రదేశ్ లో 8, బిహార్లో 8, పశ్చిమబెంగాల్లో 8, బాంబేలో 8, మద్రాసులో 7 స్థానాలకు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు. ఆ ఐదేళ్ళ కాలంలో కూడా మరికొన్ని తలనొప్పులు ఎదురయ్యాయి. దాంతో ప్రభుత్వంలోని పెద్దలు, మేధావులు కూర్చుని మాట్లాడుకుని తర్వాత ఎన్నికల నుండి ఒక నియోజకవర్గానికి ఒక ఎంపీనే ఉండాలని నిర్ణయించారు. ద్విసభ ఎంపీల విధానాన్ని అప్పటికప్పుడే రద్దుచేశారు. అందుకనే 1961లో జరిగిన ఎన్నికల నుండి ఒక స్థానానికి ఒక ఎంపీ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**• ఏపీలోనూ...**

1952, 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజకవర్గాలకు ఇద్దరేసి ఎంపీలుండేవారు. రెండు సార్వత్రిక ఎన్నికల్లో కలిపి 11 నియోజకవర్గాలకు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు. పార్వతీపురం, విశాఖపట్నం, కాకినాడు. రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, నల్గొండ, మహబూబ్ నగర్, కరీంనగర్ ఎంపీ నియోజకవర్గాల్లో ఇద్దరేసి ఎంపీలుండేవారు. ఒకరు జనరల్ కోటలో ఎన్నికైతే మరొకరు రిజర్వుడు కోటాలో ఎన్నికయ్యేవారు. ఆరు నియోజకవర్గాలకు 1957లో మాత్రమే ఇద్దరేసి ఎంపీలుంటే విశాఖపట్నం, చిత్తూరు, కరీంనగర్, మహబూబ్ నగర్, నల్గొండలో 1952, 57లో కూడా ఇద్దరేసి ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు.

**• ఏ నియోజకవర్గాలు ?**

పార్వతీపురంలో బీ సత్యనారాయణ జనరల్ ఎంపీగా ఉంటే డి. సురిర ఎస్టీ ఎంపీగా ఉన్నారు. 1952లో వైజా ఎంపీగా లంక సుందరం జనరల్ ఎంపీ అయితే జి మల్లుదొర రిజర్వుడు కేటగిరి ఎంపీగా ఉండేవారు. ఇక కాకినాడలో బీఎస్ మూర్తి జనరల్ ఎంపీ అయితే మొసలికంటి తిరుమలరావు రిజర్వుడు ఎంపీ రాజమండ్రి నియోజకవర్గంకు కానేటే మెహన్ రావు ఎన్ రెడ్డి నాయుడు ప్రాతినిధ్యం వహించారు. ఏలూరు స్థానంలో కొండ్రు. సుబ్బారావు, బీఎస్ మూర్తి ఇద్దరూ ఎంపీలుగా ఉండేవారు. ఒంగోలు సీటునుండి ఎం నానాలను పీ వెంకటరాఘవయ్య ఎంపీలుగా ఉండేవారు. నెల్లూరు స్థానంలో 1957లో బీ అంజనప్ప, ఆర్ఎల్ఎన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. ఇక చిత్తూరులో 1952లో టీపీస్వీ రెడ్డి, ఎంపిజీ శివ ఎంపిలుగా ఉన్నారు. అలాగే 1957లో ఎంపి గంగాధర శివ, అనంతశయనం అయ్యంగార్ ప్రాతినిధ్యం వహించారు.1952 ఎన్నికల్లో నల్గొండలో రావి నారాయణ రెడ్డి, సుంకం ఇచ్చాలు ప్రాతినిధ్యం వహించారు. 1957 ఎన్నికల్లో దేవులపల్లి వెంకటేశ్వరరావు డి రాజయ్య ఎంపీలుగా ఉండేవారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 1952లో రామస్వామి, జనార్ధనరెడ్డి ఎంపిటయ్యారు. 1957లో జే రామేశ్వరరావు పి. రామస్వామి ఎంపీలుగా ఉండేవారు. రామస్వామి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇక కరీంనగర్ నుండి 1952లో బద్దం ఎల్లారెడ్డి, ఎంఆర్ కృష్ణ ప్రాతినిధ్యం వహించారు. 1957 ఎన్నికల్లో ఎంఆర్ కృష్ణ, ఎం శ్రీ రంగారావు ఎంపీలుగా ఉన్నారు. ఎంఆర్ కృష్ణ. రెండుసార్లు ఎంపీగా పనిచేశారు.

## చర్చకు సిద్ధమా?

- కేటీఆర్‌కు బండి స్ట్రాంగ్ కౌంటర్
- హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయబోం
- తప్పుడు ప్రచారం చేయవద్దంటూ హితవు
- రిజర్వేషన్లు తగ్గించేది కాని, రద్దు చేసేది కాని లేనేలేదు
- కేటీఆర్ అక్రమ ఆస్తుల చిట్టా గుట్టు విప్పుతా

**హుజూరాబాద్ :** హైదరాబాద్‌ను కేంద్ర పాలిత చేస్తారంటూ కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేములవాడలో కేటీఆర్ మాట్లాడుతూ.. జూన్ 2 వరకే హైదరాబాద్ రాజధానిగా ఉంటుందని.. ఆ తర్వాత హైదరాబాద్‌ను బీజేపీ కేంద్ర పాలిత ప్రాంతం చేస్తుందని , ఈ మేరకు బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరిందని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై బండి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసే ఉద్దేశం బీజేపీకి లేదని తేల్చి చెప్పారు. త్వరలోనే కేటీఆర్ అక్రమాస్తుల చిట్టా బయటపెడతానని.. నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ అక్రమ ఆస్తులపై కచ్చితంగా విచారణ జరుపుతామని స్పష్టం చేశారు.

### రిజర్వేషన్‌లపై చర్చకు సిద్ధమా..?

రిజర్వేషన్ల పై చర్చకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా? అని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేసీఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించిందన్నారు. రబ్బర్ చెప్పులు ముడుతల చొక్కాతో ఉన్న కేటీఆర్ కి ఇన్ని ఆస్తులు ఎక్కడివి? అని ప్రశ్నించారు. రాజ్యాంగం మార్చాలి అన్నది కేసీఆర్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్ల పై చర్చకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. రిజర్వేషన్లను తగ్గించేది కాని, రద్దు చేసేది కాని లేనే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఉమ్మడి ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ కి డిపాజిట్లు రావని సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. తనను ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని బండి సంజయ్ ఓటర్లను కోరారు.



# తండ్రిని కాపాడబోయి గోదావరిలో పడి కుమార్తె మృతి



**మంగపేట :** గోదావరిలో మునిగిపోతున్న తండ్రిని కాపాడబోయి ప్రమాద వశాత్తు గోదావరిలో పడి కుమార్తె మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కమలాపురంలోని ఆటో స్టాండ్ ఏరియాకు చెందిన తాటిపల్లి రాజేందర్ తన చిన్న కుమార్తె తాటిపల్లి నిఖిత (13)తో కలిసి సోమవారం సాయంత్రం గ్రామ సమీపంలోని గోదావరికి వెళ్ళారు. గోదావరిలో స్నానం చేయడం కోసం తన మొబైల్ ను గోదావరి ఒడ్డున ఉన్న కుమార్తె నిఖితకు ఇచ్చి గోదావరిలో దిగి స్నానం చేస్తున్నాడు. ఈ క్రమంలో తాటిపల్లి రాజేందర్ గోదావరి నీటిలో మునిగి పోవడం గమనించిన ఒడ్డున ఉన్నర నిఖిత తండ్రిని కాపాడేందుకు తండ్రికి చెయ్యి అందిచబోయి గోదావరిలో పడి పోయింది.

దీంతో ఒడ్డుకు చేరుకున్న తండ్రి రాజేందర్ తో పాటు అక్కడకి కొంత దూరంలో ఉన్న జాలర్లు బాలికను కాపాడేందుకు ప్రయత్నం చేసి గోదావరిలో వెదకడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో గోదావరిలో ఉన్న బండల మధ్య ఇరుక్కుపోయిన నిఖిత లభ్యమవగా బయటకు తీశారు. కాగా అప్పటికే నిఖిత మృతి చెందింది.

# రేపే టెన్త్ రిజల్ట్స్

- రిలీజ్ చేయనున్న తెలంగాణ విద్యాశాఖ
- ఉదయం 11 గంటలకు వెల్లడి
- పరీక్ష రాసిన 5లక్షల మంది విద్యార్థులు

**హైదరాబాద్ :** తెలంగాణలో రేపు టెన్త్ ఫలితాలు విడుదల కానున్నాయి. పరీక్ష పేపర్ల మూల్యాంకనం, కంప్యూటరీకరణ కూడా పూర్తికావడంతో ఫలితాలను విడుదల చేసేందుకు తెలంగాణ విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు ఫలితాలను ఆన్‌లైన్‌లో ప్రకటిస్తారు. పదో తరగతి ఫలితాల ప్రకటనకు ఎన్నికల సంఘం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 10వ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు...మొత్తం 5.08 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో బాలురు 2,7,952 మంది, బాలికలు 2,50,433 మంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు పరీక్షలు జరుగుతుండగానే.. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు 19 కేంద్రాల్లో పరీక్ష పేపర్ల మూల్యాంకనం పూర్తి చేశారు..అనంతరం కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియ కూడా ముగించారు..

**క్లిక్ చేయండిలా..**

https://results.cgg.gov.in వెబ్‌సైట్‌ను క్లిక్ చేయడం ద్వారా తెలంగాణ పదవ ఫలితాలను తెలుసుకోవచ్చు. విద్యార్థుల హాల్‌టికెట్ నంబర్‌ను నమోదు చేస్తే, ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. ఫలితాలతోపాటు మార్కుల మెమో ఉంటుంది. గతేడాది రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 13న ముగియగా.. మే 10న ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి 15 రోజుల ముందుగానే పరీక్షలు పూర్తయ్యాయి.

# వెదర్ షివర్



- జమ్మూకశ్మీర్‌లో ఓ వైపు వర్షం మరో వైపు హిమపాతం
- రెండు రోజులుగా కుమ్మేస్తున్న వర్షా లు
- వరద హెచ్చరికలు జారీ
- మరో ప్రాంతంలో హిమపాతం
- సోనే మార్గ్ మూసివేత

జమ్మూకశ్మీర్‌లో ఓ వైపు వర్షం.. మరో వైపు హిమపాతం వణికిస్తున్నాయి. అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలలో వరదలు వచ్చేఅవకాశంఉందనిఅధికారులు హెచ్చరికలు జారీ చేశారు. భారీ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. అదే సమయంలో ఎగువ ప్రాంతాల్లో సోమవారం తాజాగా మంచు కురు స్తోంది. సోన్‌మార్గ్‌లో 3 అంగుళాల కంటే ఎక్కువ మంచు కురిసింది. దీని కారణంగా శ్రీనగర్ లేహ్ హైవే ను మూసివేశారు. ఇది కాకుండా, జోజిలా, సాధనా టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్డోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడాహిమపాతంసంభవించింది. ఇక్కడ కూడా వాహనాల రాకపోకలను నిలిపివేశారు..

**రేపు కూడా వర్షాలు**

కశ్మీర్‌లో రాబోయే కొద్ది రోజులలో ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వానకాలం కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీకొట్టిన మినీ వ్యాన్ 10 మంది మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని బెమెతరలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కతియాలో ఆగి ఉన్న కారును వెనుక నుంచి పికప్ ఢీకొట్టింది. ఈ ఘటనలో 10 మంది దుర్మరణం చెందారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఐదుగురు మహిళలు. ఇద్దరు పురుషులు ఉన్నారు. పలువురు గాయపడి ఆస్పత్రిలో చేరారు. ఈ ఘటన అర్ధరాత్రి 2.30 గంటలకు జరిగింది. కారులో దాదాపు 13 మంది ఉన్నారు. ప్రమా దంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బెమెత్రా జిల్లా ఆస్పత్రికి తరలించారు. అందరూ సమాధిన్ భంతి కార్యక్రమం నుండి తిరిగి వస్తున్నారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు.

# జగన్ కోసం జనంలోకి భారతి



- పులివెందులలో జోరుగా ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతూ ఓటేయాలని అభ్యర్థన
- ప్రజల కష్టాలను తెలుసుకుంటూ భరోసా

**ఏపీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. ప్రతి పార్టీ గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్నాయి. అదే విధంగా ప్రచారాల విషయంలో కూడా ఏమాత్రం తగ్గేదేలా అంటున్నాయి. కూటమి వైసీపీ మధ్య పోరు ప్రతిష్ఠాత్మకంగా కనిపిస్తోంది. ఇదే సమయం లో కాంగ్రెస్ వామపక్షాల కూటమి బరిలోకి దిగింది. పీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి షర్మిల దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇ ప్పుడు కడప ఎంపీగా బరిలో నిలచారు. దీం తో..కడప పోరు ఉత్కంఠ పెంచుతోంది. ఇదే సమయంలో సీఎం జగన్ సతీమణి ఎన్నికల ప్రచారంలోకి అడుగు పెడుతున్నారు. కడప లో కొత్త రాజకీయం ఆసక్తిని పెంచుతోంది.**

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పులివెందులలో పార్టీ తరపున ప్రచార పగ్గాలను జగన్ భార్య భారతి చేపట్టనున్నారని అప్పట్లో ప్రచారం సాగింది. అదే విధంగా జాజాగా పులివెందుల ప్రచారంలో వైఎస్ భారత్ దూసుకెళ్తున్నారు. ఇంటింటి ప్రచారం చేస్తూ పులివెందుల ప్రజలను ఆమె అప్యాయంగా పలకరిస్తూ వారి కష్టాలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రచారంలోకి అడుగుపెట్టిన వైఎస్ భారతికి పులివెందుల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజలకు పలకరించడానికి వస్తున్న భారతికి అక్కాచెల్లెలు, ఇవ్వులు అందరూ కూడా సొంత కూతురిలా స్వాగతం పలుకుతున్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

### స్పందన అద్బుతం..

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వైఎస్ భారత్.. పులివెందులలోని ప్రజలంతా జగన్ పాలనలో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించానని తెలిపారు. పులివెందులలో ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తుంది. మరోసారి సీఎం జగన్ పాలనకే ఓటేయాలని ప్రజలు నిశ్చయించుకుని ఉన్నారు. జగన్ పాలనలో తమ జీవిజుల్లో ఎంతో మార్పు వచ్చిందని వారు నాకు వివరించారు. అందుకే 2024 ఎన్నికల్లో జగన్కు లక్ష మెజారిటీ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు అని భారత్ వెల్లడించారు.

### సపోర్ట్ ఎంత?

పులివెందులలో వైఎస్ భారతి చేస్తున్న ప్రచారం జగన్ గెలుపుకు కలిసొస్తుందా అంటే విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. మేనిఫెస్టోనే తుస్సుమనిపించేలా ఉందని, ఇప్పుడు భారత్ ఎంత ప్రచారం చేసినా దాని ప్రభావం ఆశించిన ఊహించిన స్థాయిలో ఉండదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా ఎప్పుడైనా ప్రజలు తమ నేతను చూడాలనుకుంటారే తప్ప ప్రాక్సీని కాదని, జగన్ తరపున భారతి ప్రచారం పావలా వంతు మాత్రమే వైసీపీ విజయానికి దోహదం చేస్తుందని వారు భావిస్తున్నారు. కానీ వైసీపీ పార్టీని, జగన్ పేరును మహిళల్లోకి తీసుకెళ్లడంలో మాత్రం భారత్ ప్రచారం కీలకంగా మారుతుందని, ఆ ఉద్దేశంతోనే భారతిని బరిలోకి దించి ఉంటే వైసీపీ ప్లాన్ సక్సెస్ అయినట్లేనని వారు అంటున్నారు. కానీ భారతి ప్రచారం వైసీపీ గెలుపుకు ఎంత వరకు ఊతమిస్తుందంట మాత్రం ఫలితాలు వస్తేనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం ఉంటుందని వారు చెప్తున్నారు.



### షర్మిలకు మద్దతుగా అనిల్

క్రైస్తవ మత ప్రబోధకుడిగా పేరుతెచ్చుకున్న షర్మిల భర్త బ్రదర్ అనిల్కుమార్.. 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా తిరిగి వైకాపాకు మద్దతుగా క్రిస్టియన్లను కూడగట్టే ప్రయత్నం చేసి విజయవంతమయ్యారు. ఇప్పుడు ఆయనే వైకాపాకు వ్యతిరేకంగా క్రిస్టియన్ ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. షర్మిలకు మద్దతుగా వైయస్ఆర్ జిల్లాలో పాస్టర్లు, క్రైస్తవులతో సమావేశమవుతున్నారు. కడపలోని పలు చర్చిల్లో ఆదివారం జరిగిన మత ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన.. ధైర్యంగా ఉంటే ఏసుక్రీస్తు అండగా ఉంటారని పిలుపునిచ్చారు. తన పార్టీ ఓట్లు చీలి పోతాయనే భయంతో ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీపైనా, పరోక్షంగా షర్మిలపై ఈ నెల 25న పులివెందుల సభలో సీఎం జగన్ బహిరంగంగా విమర్శలు చేశారు. సీఎం అనుమానాలు నిజం చేసేవిధంగా బ్రదర్ అనిల్ కుమార్ క్రిస్టియన్, మైనారిటీ ఓటర్లను తమవైపు తిప్పుకొనే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రొద్దుటూరులో శనివారం ఆయన పాస్టర్లతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. బహిరంగంగా ఓట్లు అడగకపోయినప్పటికీ.. పాస్టర్లు మాత్రం మనమంతా హస్తం గుర్తుకు ఓటేయాలని కోరడం వినిపించింది. కడపలో జరిగిన ఓ చర్చిలో బోధనలు చేస్తూ.. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని క్రీస్తు సందేశాన్ని వినిపించారు. మా కుటుంబంలో జరిగిన ఘటనల కారణంగా కొన్ని సంవత్సరాలుగా బాధపడుతున్నామని, న్యాయం కోసం పోరాడుతున్నామని అన్నారు. న్యాయం జరగాలని, జరిగి తీరుతుందని ఆవేశపూరితంగా ప్రసంగించారు.



# లోకేష్ బిజీబిజీ

- రేపటి నుంచి ప్రచారం
- ఒంగోలు నుంచి యాత్ర ప్రారంభం

**అమరావతి:** టీడీపీజాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ ఏపీలో ప్రచారం చేయడానికి రెడీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్త ప్రచారానికి రంగం సిద్ధం చేసుకున్నారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రచార హోరు మే 6వ తేదీ వరకు కొనసాగనుంది. రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో వారం రోజుల పాటు లోకేష్ సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఏప్రిల్ 30న ఒంగోలులో ప్రారంభం కానున్న లోకేశ్ పర్యటన మే 6న ఏలూరులో ముగియనుంది.

### ఇదీ షెడ్యూల్..

ఈనెల 30న ఒంగోలు, మే 1న నెల్లూరు, 2న రాజంపేట, 3న కర్నూలు, 4న నంద్యాల, 5న చిత్తూరు, 6న ఏలూరులో యువగళం సభలు కొనసాగుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు యువతతో సాగే ముఖాముఖి సమావేశాల్లో యువతీయువకుల సందేహాలను లోకేశ్ నివృత్తి చేస్తారు.

### యువతతో ముఖాముఖి

ఇది ఇలా ఉంటే యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేశ్ యువతతో నిర్వహించిన 'హలో లోకేశ్' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. అదే తరహాలో కొనసాగే యువగళం సభలకు భారీ ఎత్తున యువతీయువకులు హాజర య్యే అవకాశం ఉండటంతో కూటమి ఆధ్వర్యం లో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ ఓ పార్లమెంటు కేంద్రంలో నిర్వహించే ఈ ముఖా ముఖి సమావేశాల్లో రాబోయే ఎన్నికల్లో యువత నెరవేర్చాల్సిన బాధ్యతపై దిశానిర్దేశం చేయనున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు తాము ఏ విధంగా భరోసా కల్పిస్తామో లోకేశ్ వివరిస్తారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగం వచ్చేవరకు యువగళం పేరుతో ప్రతినెలా 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి హామీలపై యువతకు అవగాహన కల్పిస్తారు.

# సాండ్ మాఫియాపై సుప్రీం ఫైర్

- ఇసుకు అక్రమ తవ్వకాలపై ఆగ్రహం
- ఎన్జీటీ తీర్పుపై స్టే విధించలేదు
- అపిడవిట్ దాఖలు చేయండి
- జేపీ వెంచర్స్‌కూ ఆదేశాలు
- 10వ తేదీకి కేసు వాయిదా



ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంలో ఎన్జీటీ తీర్పును యథాతథంగా అమలు జరపాల్సిందేనని.. అనుమతులు లేకుండా చేపట్టిన ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని.. అక్రమ ఇసుక తవ్వకాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అక్రమ ఇసుక తవ్వకాలపై తీసుకున్న చర్యలపై మే 9లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అక్రమ ఇసుక తవ్వకాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్జీటీ తీర్పుపైన ఎలాంటి స్టే విధించలేదని, అక్రమాలకు పాల్పడిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఎన్జీటీని కూడా సుప్రీం ఆదేశించింది. అక్రమ ఇసుక తవ్వకాలు జరపడం లేదని అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని జేపీ వెంచర్స్‌కు కూడా ఆదేశాలు జారీచేసింది. పర్యావరణ అనుమతులు లేని చోట ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని కూడా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనుమతులు ఉన్న చోట మ్యాను వల్‌గా మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలని పేర్కొంది. పిటిషనర్ నాగేంద్ర కుమార్ అక్రమ ఇసుక తవ్వకాలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించింది. పిటిషనర్ ఫిర్యాదులపైన వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చట్టాల మేరకు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణ మే 10కి వాయిదా వేసింది. కాగా.. ఎన్నికలు ఉన్నందున అఫిడవిట్ దాఖలుకు సమయం ఎక్కువ కావాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ఉన్నతన్యాయస్థానం తోసి పుచ్చింది. ఎన్నికల కన్నా పర్యావరణ అంశాలే ముఖ్యమని సుప్రీం తేల్చిచెప్పింది.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య


- ఈ ఏడాదిలో తొమ్మిదోవది..
- నిట్‌కు ప్రిపేర్ అవుతున్న సుమిత్
- చదువుల ఒత్తిడి తట్టుకోలేక బలవన్మరణం

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధి గాంచిన రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా మరో విద్యార్థి తనువు చాలించాడు. హర్యానా రోహ్‌తక్‌కు చెందిన 20 ఏళ్ల విద్యార్థి సుమిత్ నీట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నాడు. గత ఏడాది కాలంగా కోటాలోని కున్హాడి ల్యాం డ్‌మార్క్ సిటీలో ఉన్న ఓ హాస్టల్‌లో ఉంటూ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ సెంటర్‌లో కోచింగ్ తరగతులకు హాజరవుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అతను తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆదివారం సాయంత్రం సుమిత్‌కు అతడి తల్లిదండ్రులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారు హాస్టల్ వార్డెన్‌కు ఫోన్ చేశారు. సిబ్బంది సుమిత్ గది వద్దకు వెళ్లి చూడగా.. అప్పటికే ఉరేసుకొని కనిపించాడు. దీంతో హాస్టల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేపడుతున్నారు.కాగా ఇప్పటి వరకు ఈ ఏడాది ఇప్పటి వరకూ ఇది తొమ్మిది మంది విద్యార్థుల ఆత్మహత్య చేసుకున్నారు.. ఇక గతేడాది ఏకంగా 30మందివిద్యార్థులుబలవన్మరణం చెందారు.

# ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలి













## నేటి తరానికి భగవద్గీత చదవడం ఎంతో అవసరం

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

ఇందు జ్ఞాన వేదిక , త్రైత సిద్ధాంతం జనగామజిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో వాణి విద్యాలయం,రామకృష్ణ విద్యాలయం లోని విద్యార్థులకు త్రైత సిద్ధాంత భవద్గీత మరియు త్రైత శకం 46 తెలుగు క్యాలెండర్, ఆధ్యాత్మిక ఆవశ్యకతను గురించి తెలియజేస్తూ, ఆధ్యాత్మిక గ్రంథాలను, తెలుగు క్యాలెండర్ లను బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి హై స్కూల్ యాజమాన్యం సుమలత, రామకృష్ణ హై స్కూల్ యాజమాన్యం ఊర్మిళ, ఎస్ ఐ సతీష్, కానిస్టేబుల్ రాజు, ఎండి పాషా, ఎమ్మార్వో. విశాలాక్షి, రాజు, ఎంపీడీవో రఘు రామ కృష్ణ, ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్, గుర్రపు బాలరాజు, షబ్బీర్, నరేందర్ , జావిద్, అనిల్, జర్నలిస్ట్ చింతల మధు కృష్ణ లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ మాట్లాడుతూ ఇతరుల పట్ల ద్వేషము కోపము అసూయ కలిగి నిరంతరం మోసాలు పాల్పడుతూ ఉన్నటువంటి నేటి కాలంలో భగవద్గీత చాలా అవసరమని దానివల్ల విద్యార్థులు స్థితప్రజ్ఞత నేర్చుకుంటారని భావోద్వేగాలను అదుపు చేసుకుంటూ సమాజంలో ధర్మంతో జీవించగలుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్, దేవరకొండ మల్లేష్ పాల్గొన్నారు





## రాపనపల్లి గ్రామం లో ప్రచారం నిర్వహించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 29(చెన్నూర్)

కోటపల్లి మండలం లోని రాపనపల్లి గ్రామం లో ఇంటింటా ప్రచారం చేస్తూ నరేంద్ర మోడీ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్న గారికి ఎంపీ గా గెలిపించి నరేంద్ర మోడీ గారికి కానుకగా పంపించాలని కోరడం జరిగింది అదేవిధంగా రాపనపల్లి గ్రామం లో 4వార్డ్ సభ్యులు నాసాని మల్లయ్య,8వార్డ్ సభ్యులు రేణుకుంట్ల సంతోష్, బుర్ర సుభాష్, కమ్మల సంతోష్, ఆరే మహేష్ సుంకరి సంతోష్ బుర్ర సందీప్, సుంకరి అజయ్, సుంకరి రాజన్న శంకరి, కడాలా రాజన్న గారు ఈ రోజు దుర్గం అశోకన్నా గారు బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కోటపల్లి మండల బీజేపీ ఇంచార్జి కాశెట్టి నాగేశ్వర్ రావు, బీజేపీ కోటపల్లి మండలం అధ్యక్షులు మంత్రి రామయ్య గారు, మరియు చెన్నూర్ కౌన్సిలర్లు జాడి తిరుపతి, శ్రీనివాస్,వెంకట నర్సయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, మరియు బీజేపీ కోటపల్లి మండలం జనరల్ సెక్రటరీ పెద్దింటి లక్ష్మణ్, కొండగొర్ల రాజేందర్, సోషల్ మీడియా కో కన్వీనర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాగడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు గడపగడప ప్రచారం చేస్తున్న కార్యకర్తలు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు వారి సతీమణి రాగిడి రజినీ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇంద్రానగర్ మెట్ల గల్లి నుంచి ప్రగతి నగర వరకు ఇంటింటి ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ,బిఆర్ఎస్ సినియర్ నాయకులు - మధుసూదన్ రెడ్డి , సంపత్ రావు , శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్,బొసాని పవన్,డాన్ శ్రీను,శంకర్ అన్న , బాలకృష్ణ రఫీ షరీఫ్ మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ధనుంజయ్ గౌడ్,సాగర్,రవి ,చేగురి శ్రీను,ఆనంద్ యదవ్ ,టోనీ ,అపీల్ శ్రీనివాస్,రామచంద్ర చారి , గోపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి , సంద్య ,జానకి,స్వప్నా ,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల,విజయలక్ష్మి , భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## పిల్లలకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిఇసి సి ఇ ఆన్యువల్ డే కొన్నె అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించారు, ఈ సంవత్సరం మొత్తం పిల్లలకు అంగనవాడీ కేంద్రంలో ఆటపాటలతో పూర్వప్రాథమిక విద్య అందిచడం జరిగింది. వీటిపై తల్లులకు పిల్లల నైపుణ్యంపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు పిల్లల అభివృద్ధి పై తల్లులకు చెప్తూ, స్టార్లు గుర్తించి పిల్లలకు ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ మేడం కవిత తల్లులు,తండ్రులు, టీచర్లు ఉష,విజయ,పద్మ మరియు ఆయాలు పాల్గొన్నారు.



## మెతుకు సీమ మెదక్ గడ్డ బీఆర్ఎస్ అడ్డ

### ముద్దాపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రిప్పల స్వామి ముదిరాజ్

గజ్వేల్,ఏప్రిల్,29,మనసాక్షి గొంతుక

కుకునూర్ పల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి మద్దతు తెలుపుతూ గడపగడపకు కరపత్రాలను పంచుతూ గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న మోసపూరిత విధానాలను గడపగడపకు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెప్పల స్వామి ఈ ఈరోజు గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంచారు.గ్రామ ప్రజలందరూ మేమంతా బిఆర్ఎస్ పార్టీ వెంటనే ఉంటామని,కానీ ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న కూడా రైతుల పొలాలకు కానీ ప్రజలకు కానీ సాగునీరు తాగునీరు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు కష్టాలు ఎక్కువయ్యాయని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామారెడ్డికి శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో భారత దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు,అబద్ధపు అసత్యపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రజలకు మాయ మాటలు చెప్పి రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు.ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు,కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, అదిరములు, సాయి,శ్రీను, స్వామి,సంతు,నవీన్,చందు, శ్రీనివాస్,కరుణాకర్, గణేశ్,అరుణ్,జశ్వత్, శ్రీకాంత్, అరవింద్,సాయిలు, నర్సింలు,గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి



### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్

గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,29,మనసాక్షి గొంతుక

ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిపే మేడేను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అన్నారు.ఎర్రవల్లిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, నిరంతరం పనిచేస్తున్న ఏకైక సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అని అన్నారు. ఆర్టిజన్ లకు ఏపీ ఎస్ ఇ బి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని,ఆర్టిజన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.గత ప్రభుత్వం ఆర్టిజన్లు పరమైన చేయలేదని ఒకే సంస్థలో రెండు సర్వీసు రూల్స్ ఉన్న సంస్థ ఏదైతే ఉందో విద్యుత్ సంస్థలోనే ఉంది అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం 23 వేల కుటుంబాలను విద్యుత్ సంస్థలో పర్మినల్ చేసి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ సెక్షన్ అధ్యక్షులు నర్సింలు, వెంకటేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఫరూక్నగర్ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి , మహమ్మద్ ఇబ్రహీం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో షాద్నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని షాద్నగర్ శాసనసభ్యులు శంకర్ సూచించారు సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కోనాయిపల్లి గ్రామంలో కేశంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వీరేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను అందిస్తున్నామన్నారు కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందు రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు.



ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ బిజెపి నాయకులు వచ్చి ఏవో మాయమాటలు చెప్పితే ప్రజలు నమ్మొద్దని అన్నారు ప్రజల అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందు రెడ్డి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి సురేష్ రెడ్డి భాస్కర్ మధుసూదన్ రెడ్డి వెంకటేష్ గౌడ్ నరసింహారెడ్డి సురేష్ మీరే చెప్ప కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబి "కారు"దిగి, కాషాయ కండువా కప్పుకున్న "మాజీ సర్పంచ్"

ఘట్కేసర్ 29 ఏప్రిల్ (మన సాక్షి గొంతుక)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం కాచవాని సింగారంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ సమక్షంలో మాజీ గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి మరియు చౌదరిగూడకు చెందిన నాగరాజు, వారి బృందం, బిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్త వెంకటరెడ్డి మాట్లాడుతూ... బిజెపి అవలంబిస్తున్న విధానాలు, తమని ఆకర్షించడంతో పార్టీలోకి వస్తున్నామని. రాజకీయాల్లో ఉండి ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో పార్టీలకు వచ్చామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాముఖ్యత ఇస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని, బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించిన ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు ఆ పార్టీలను వీడి బిజెపిలో చేరుతున్నారని, ఎన్నికల నాటికి బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు ఖాళీ అవుతాయని, జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషిచేసిన వ్యక్తి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ, మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ మండలం బిజెపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ అచ్చం నరసింహ, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ గొంగోళ్ళ మహేష్, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు బసవరాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, కార్యదర్శి శివరాజ్ గౌడ్, పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్, బూత్ అధ్యక్షులు పెద్ది స్నేహ, మేకల శంకర్, దినేష్, జితేందర్, నల్ల నరసింహారెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా.. దూసుకుపోతున్న కాంగ్రెస్

ఘట్కేసర్ 29 ఏప్రిల్ (మన సాక్షి, గొంతుక)

మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్ప కాలనీలో, మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్ మరియు కాలనీ కాంగ్రేస్ పార్టి నాయకులతో కలిసి సోమవారం సాయంత్రం, ఇంటింటికి కరపత్రాల పంపిణి చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన 120 రోజుల్లోనే 6 గ్యారంటీలలో 5 గ్యారంటీలు అమలు చేసిన ఘనత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందనీ, ప్రజలకు తెలియ చేస్తూ విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్తృతంగా ప్రచారం చేస్తూ, సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని, మాట తప్పని మడం తిప్పని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇస్తామని, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు...ప్రచార కార్యక్రమంలో కాంగ్రేస్ సినియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రేస్ పార్టి ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, పోచారం మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ లడ్డా, మహిళా కాంగ్రేస్ ఆర్ జి కె మహిళా అధ్యక్షురాలు సునిత, సినియర్ నాయకురాలు వంగళ్ల లక్ష్మి, షెషికల,శోభ,పద్మ, పావని,నాయకులు యూ వెంకటేష్,శశి మోహన్,కృష్ణ నాయక్, ఆంజనేయులు గౌడ్, గంధం రమేష్ గౌడ్, మధురెడ్డి తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-ఛార్మీ' పరిశోదిత వరి క్షేత్రప్రదర్శన

మన సాక్షి గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి మండలం మరియు జిల్లాలోని వంగపల్లి గ్రామానికి చెందిన రైతు చిన్నం రమేష్,లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి, రైతులకు విడుదల చేసినటువంటి లక్ష్మీ-ఛార్మీ అనే పరిశోదిత వరి విత్తనాణ్ణి తన 6 ఆరు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది.ఈ వరి విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ-ఛార్మీ విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారి ఖర్చు చాల తక్కువ,మొగిపురుగు,తెల్లకంకి,సుడిదోమ లాంటి తెగుళ్లను సమర్ధవంతంగా తట్టుకుంటుంది,గాలి వర్షాలకు నేలమీద పడదు అనే విశిష్ట లక్షణాలను వివరించారు.ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో భువనగిరి జిల్లా మార్కెట్ కి చెందిన ప్రవీణ్ ట్రెడర్స్ యజమాని ప్రవీణ్ అలాగే చుట్టు పక్కల వలిగొండ,పోచంపల్లి మరియు జనగాం మార్కెట్ల నుండీ 55 మందికి పైగా విత్తన దుకానదారులు హాజరుకావడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీ సీడ్ నేశనల్ మేనేజర్ క్రిషన్ చౌదరి విశిష్ట అతిదిగా పాల్గొన్నారు.



# ఇంటి ఇంటి ప్రచారం తో ముందున్న కాంగ్రెస్..!

- రంజిత్ రెడ్డి గెలుపు - అభివృద్ధికి మలుపు
- జలపల్లి నరేందర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు "
- శంషాబాద్ లో "హస్తం" ప్రచార హవా





మన సాక్షి గొంతుక (రంగా రెడ్డి జిల్లా బ్యూరో

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కదన రంగంలో కాంగ్రెస్ ప్రచారతో గర్జించిన కాంగ్రెస్ . అధికార పార్టీ హెూదాలో రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గలో శంషాబాద్ మున్సిపాలిటీ లోని కేంద్రంలోని 6వ వార్డు,7వార్డు 8వార్డు ల లో భారీ ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలపల్లి నరేందర్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు హాజరయ్యారు. అదేవిధంగ శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ముదిరాజ్ నేతృత్వంలో జరిగిన ప్రచార ప్రారంభోత్సవ కార్యక్రమానికి తదితరులు హాజరయ్యారు.. శంషాబాద్ మున్సిపాలిటీ ల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. రంజిత్ రెడ్డి గెలుపుతో పార్లమెంటు అభివృద్ధి మలుపు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కలిసి ఆయా మునిసిపల్ వార్డు ల్లో భారీ ఎత్తున ప్రచారం చేపట్టి ప్రజలను కాంగ్రెస్ వైపు తిప్పుకోవడానికి చైతన్యవంతం చేశారు.

**భారీ మెజార్టీ సాధిస్తాం. బొబ్బిలి చంద్ర శేఖర్**

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందని శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొబ్బిలి చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి



ఖమ్మం ఏప్రిల్ 29 మన సాక్షి గొంతుక ప్రతినిధి:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ రోడ్ షో





**- మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి మీ తోనే ఉంటా...**

**- మీకు సేవకునిగా పని చేస్తా...**

**గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,29,మనసాక్షి గొంతుక**

సిద్దిపేట జిల్లా మరకూరు మండలం రోడ్ షోలో మెదక్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుడిగా ఒకసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక,కుకునూరు పల్లి, కొడకండ్ల,జగదేవపూర్, మార్కుక్,మండలాల్లో ప్రచారం నిర్వహించారు. చివరగా మర్కుక్ మండలంలో ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మండలంకు రావడంతో డప్పు చప్పులతో బోనాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రచార రథం లో ఉండి అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.పార్టీ నాయకులు వాహనాలతో ర్యాలీగా వెంట వచ్చారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.దేశంలో పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు.ఈ దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు.ఆమె ప్రధానిగా ఉన్న సమయంలోనే మెదక్ ప్రాంతానికి ఇండస్ట్రీలు, కంపెనీలను నెలకొల్పి ఉపాధికి బాటలు వేశారన్నారు.బిఆర్ఎస్ బిజెపి.మోసపూరిత మాటలు నమ్మకండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నర్సారెడ్డి గారు విజ్ఞప్తి చేశారు.ఆలోచించి ఓటేయండి.మీ ఇంటి బిడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సూచించారు.బిఆర్ఎస్ పాలకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూసిందన్నారు.మార్కుక్ లో ఎక్కువశాతం కార్మికులే ఇక్కడ నివసిస్తుంటారని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తనను గెలిపిస్తే ఇక్కడే గ్రామ సభలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానన్నారు.ఒక్కసారి ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తండా కనకయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు ర్యకం యాదగిరి,పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,పాతూరు సర్పంచ్ అరుణ నర్సింలు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొలిమి పక్కన కూర్చున్నట్టే!


## రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

**హైదరాబాద్, ఏప్రిల్ 28**

రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నడా అనిపిస్తున్నది. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగోరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.

**7 జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం




ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ఈవీఎంలలో పారదర్శకత ఎంత?

**యంత్రాలపై అనుమానాలు పోని పార్టీలు**
**ఎన్నిమార్లు పరీక్షించినా మళ్లీ సందేహాలు**
**ఎన్నికల నేపథ్యంలో మరోసారి తెరపైకొచ్చిన ఈవీఎంల అంశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 29**

దేశంలో దాదాపు పాతిక సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)ను ఉపయోగిస్తున్నప్పటికీ ప్రతిసారీ ఎన్నికల సందర్భంగా వాటి పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అనేకసార్లు పరీక్షించిన తరువాతే వాటిని ఉపయోగంలోకి తెచ్చినప్పటికీ, పోలింగ్‌కు ముందు ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో వాటిని పరీక్షించి చూపిస్తున్నా ఈ సందేహాలు ముగియడంలేదు. మన దేశంలో అనేక దశాబ్దాలపాటు బ్యాలెట్ పేపర్ల విధానమే అమలులో ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఈవీఎంలను ప్రవేశపెట్టారు. ఎన్నికల కమిషన్‌కు చెందిన సాంకేతిక నిపుణుల కమిటీ (టీఈసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థలైన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెంగుళూరు), ఈసీఐఎల్, హైదరాబాద్ వీటిని తయారుచేస్తున్నాయి. ఈవీఎంలను ప్రవేశపెట్టడానికి ముందు ఎన్నికల కమిషన్ ఎంతో కసరత్తు చేసింది. ఆయా పార్టీల నేతలు, సాంకేతిక నిపుణుల సమక్షంలో అనేకసార్లు వీటి పనితీరును పరీక్షించింది. సెల్‌ఫోన్, బ్లూటూత్‌సహా ఇతర ఎటువంటి పరికరంతోనూ వీటిని ఆపరేట్ చేసే అవకాశం లేదని తేల్చింది. అంతా సంతృప్తి చెందిన తరువాతే వీటిని ప్రవేశపెట్టారు.





ఈవీఎంల పనితీరు ఇలా

ఈవీఎంలో మూడు యూనిట్లుంటాయి. ఇవి బ్యాటరీ బ్యాకప్‌తో పనిచేస్తాయి కాబట్టి వీటికి విద్యుత్తుతో పనిలేదు. ఒక్కో ఈవీఎంలో 2000 వరకు ఓట్లను రికార్డుచేసే వీలుంటుంది. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌లో నోటాసహా 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉంటుంది. ఒక్కో ఈవీఎం 15 ఏండ్లపాటు పనిచేస్తుంది. ఒక్క నిమిషానికి నాలుగు ఓట్లను మాత్రమే వేయవచ్చు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది కళ్లుగప్పి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఎంతమాత్రం ఉండదు.

వ్యాజ్యాన్ని కొట్టివేసిన సుప్రీం%ౌ

%ఈవీఎంలకు వ్యతిరేకంగా దాఖలైన కేసులను పలుమార్లు న్యాయస్థానాలు కొట్టివేశాయి. ఈ క్రమంలోనే ఇటీవల ఈవీఎంల సోర్స్ కోడ్ (సాఫ్ట్‌వేర్, దాని పనితీరుకు సంబంధించిన వివరాలు)పై స్వతంత్ర సంస్థ ద్వారా దర్యాప్తు నిర్వహించాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని గత ఏడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈవీఎంలలో అవకతవకలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన కేసును గత మార్చిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. కాగా, కాంగ్రెస్‌సహా పలు విపక్షపార్టీలు వీవీప్యాట్‌లో వచ్చే స్లిప్‌లను అన్నింటినీ లెక్కించాలని కోరుతున్నాయి. దీంతో ఓటింగ్ మెషీన్‌లో ఏమైనా పొరపాట్లు జరిగితే తెలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

# జనగామలో క్రీస్తుజ్యోతి ప్రార్థన పండుగల పోస్టర్ ఆవిష్కరణ



**మన సాక్షి గొంతుక/జనగామ ఏప్రిల్ 29:**

జనగామ జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ లోగల గెత్సేమనే ప్రార్థన మందిరంలో ప్రతియేటా కరుణాపురంలో జరిగే క్రీస్తుజ్యోతి ప్రార్థన పండుగల పోస్టర్ సొసైటీ ఆఫ్ క్రైస్ట్ ఆద్వర్యంలోను సోమవారం ఆవిష్కరించారు.ఆసియా ఖండంలోనే అతి పెద్ద ప్రార్థన మందిరం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో మే 3,4,5,6,7 తేదీలలో ప్రార్థన పండుగలు జరుగుతాయి. ప్రవక్త, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ ఫౌండర్ రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు, సొసైటీ జనరల్ సెక్రటరీ రెవ. డా.జయప్రకాశ్ గోపు నిర్వహణ సారథ్యంలో ప్రతి యేటా పండుగలు ఘనంగా జరుగుతాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,చత్తీస్‌గఢ్,మహరాష్ట్ర, కర్ణాటక పలు రాష్ట్రాలు, దేశ విదేశాల నుండి క్రైస్తవ విశ్వాసులు లక్షలమంది మంది తరలివస్తారు. భోజన వసతులు ఎర్పాటు చేశారు. పాల్సన్ రాజు, జయప్రకాశ్ గోపు ఇరువురుయేసుక్రీస్తు బోధలు, స్వస్థత ప్రార్థనలు చేస్తారు. కొరియర్ టీమ్ ఉజ్జీవాన్ని నింపే పాటలు పాడుతారు. ప్రజలు శుక్రవారం నుండి పండుగలకు తరలిరావాలని జనగామ గెత్సేమనే ప్రార్థన మందిరం సంఘకాపరి బ్రదర్ హనోకు విజ్ఞప్తి చేసారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘ నాయకులు జి.కృష్ణ, ఇనుముల నర్సయ్య, మెకానికల్ రవి, మంద బాల్ రాజు, కాగితాల రవి, మేడబోయిన రాజు, కె.గణేష్, విజయ్, దిగోజు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకుఊరట

**పొదుపు సొమ్ము వెనక్కి తీసుకునేందుకు చర్యలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 29**

ఆర్టీసీ ఉద్యోగులు రుణపరపతి సహకార సంఘం (సీసీఎస్)లో దాచుకున్న పొదుపు సొమ్మును వెనకి తీసుకునేందుకు వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించి చెల్లింపులు ప్రారంభించాలని సీసీఎస్ నిర్ణయించింది. వారంరోజుల్లోపే ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని సీసీఎస్ వర్గాలు వెల్లడించాయి. టీఎస్ ఆర్టీసీలోని ఉద్యోగులు, కార్మికులు కలిసి రుణపరపతి సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నెలనెలా వేతనంలోంచి కొంత సొమ్మును సీసీఎస్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు తకువ వడ్డీతో రుణం తీసుకుంటారు. సభ్యత్వం రద్దు చేసుకున్నప్పుడు లేదా ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారి సొమ్మంతా వడ్డీతో కలిపి వెనకి వస్తుంది. ఈ సొమ్మును ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం వాడేసుకుంది.





## బాలీవుడ్ పార్టీలో
# ఎన్టీఆర్ దంపతులు



బాలీవుడ్ కల్చర్ వేరేగా ఉంటుందని, రెగ్యులర్ గా అక్కడ స్టార్ సెలబ్రిటీలు పార్టీలు చేసుకుంటారని, డిన్నర్స్ కి బయటకి వెళ్తారని అందరికి తెలిసిందే. బాలీవుడ్ లో పార్టీ కల్చర్ కొంచెం ఎక్కువే. బాలీవుడ్ పార్టీ కల్చర్ కి అలవాటు పడకపోతే అక్కడ నెగ్గుకురావడం కష్టమే అని కొంతమంది నటీనటులు బహిరంగంగానే చెప్పారు. దీంతో బాలీవుడ్ లో ఎదగాలంటే అక్కడ సెలబ్రిటీలంతా ఆ పార్టీ కల్చర్ లో భాగమవుతారు. తాజాగా ఎన్టీఆర్ బాలీవుడ్ సెలెబ్రిటీలతో కలిసి డిన్నర్ పార్టీకి వెళ్ళాడు. ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ లో వార్ 2 సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ వార్ 2 సినిమాలో నటించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతుండటంతో ఎన్టీఆర్ అక్కడే ఉన్నారు. తాజాగా గత రాత్రి ఎన్టీఆర్, తన భార్య ప్రణతితో కలిసి ముంబై బాంద్రాలో ఓ డిన్నర్ పార్టీకి వెళ్ళాడు. ఈ పార్టీకి ఎన్టీఆర్, ప్రణతి, రణబీర్ కపూర్, అలియా భట్, కరణ్ జోహార్ లు అందరూ కలిసి వచ్చారు. మరింతమంది బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఈ డిన్నర్ పార్టీలో పాల్గొన్నట్టు సమాచారం. ఎన్టీఆర్, ప్రణతి, బాలీవుడ్ సెలబ్రిటీల వీడియోలు వైరల్ గా మారాయి.

# నిర్మాతగా సమంత

- మా ఇంటి బంగారం అని టైటిల్ ఫిక్స్
- ఫస్ట్ లుక్ పోస్టర్ పంచుకున్న సమంత

ప్రముఖ నటి సమంత ఇవాళ తన 37వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె సూపర్ అప్ డేట్ ఇచ్చారు. ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్ స్థాపించిన సమంత... మా ఇంటి బంగారం పేరిట చిత్రాన్ని రూపొందిస్తున్నారు. నేడు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను సమంత ఇన్ స్టాగ్రామ్ లో పంచుకున్నారు. చీరకట్టులో ఉన్న సమంత డబుల్ బ్యారెల్ గన్ పట్టుకుని ఉండడం ఈ పోస్టర్ లో చూడొచ్చు. మెడలో మంగళసూత్రం కూడా ఉంది. సమంత నిర్మాతగా తెలుగులో వస్తున్న తొలి చిత్రం ఇదే. త్వరలోనే ఇతర తారాగణం వివరాలు ప్రకటించనున్నారు. మా ఇంటి బంగారం చిత్రం 2025లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నాయి.






# చీరలో రుహానీ

టాలీవుడ్ లో రుహానీ శర్మ జర్నీ సక్సెస్ ఫుల్ గా సాగిపోతుంది. తొలి సినిమా చిలసౌ `తోనే ట్యాలెంటెడ్ బ్యూటీ అనిపించింది. త్రివిక్రమ్ లాంటి దిగ్గజంతో సైతం రిలీజ్ కి ముందే ప్రోమోలతోనే ప్రశంసలందుకుంది. అటుపై పాత్రల ఎంపికలోనూ ఎంతో సెలక్టివ్ గా కనిపించింది. రొటీన్ కి భిన్నమైన పాత్రలు రావడం...నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు కావడంతో మరింత రీచ్ అయింది. `సైంధవ్...ఆపరేషన్ వాలెంటైన్ లాంటి సినిమాలు ఫ్లాప్ అయినా! రుహానీ వరకూ పాస్ అయిపోయింది. ఇటీవలే శ్రీరంగ నీతులు అంటూ ప్రేక్షకులముందుకొచ్చింది. అందులో నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతో సినిమా ఫలితం ఎలా ఉన్నప్పటికీ నెగిటివ్ ఇంప్రెషన్ అయితే పడలేదు. కెరీర్ పరంగా రుహానీకి ఇంకా మంచి భవిష్యత్ కనిపిస్తుంది. మరి అమ్మడి బ్యూటీ సంగతేంటి? అంటే అందులోనూ రుహానీ తక్కువేం కాదు. ఎప్పటి కప్పుడు వేడెక్కించే ఫోటోలతో కుర్రకారుని అలరిస్తూనే ఉంటుంది. హాట్ భంగిమలతో యువత అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇవన్నీ ఒక ఎత్తైతే చీరందంలో సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవ్వడం రుహానీ ప్రత్యేకత అని చెప్పాలి. అమ్మడి ఇన్ స్టా చెక్ చేస్తే సారీ భంగిమలు కుప్పలుగా దర్శనమిస్తాయి. రంగు రంగుల చీరలో..లంగావోణీలో హోయలు పోయిన తీరు చూస్తే మతి పోవాల్సిందే. తాజాగా మరోసారి చీరందంలో వ్యాటే బ్యూటీ అనిపించింది. నలుపు వర్ణం చీర.. రవికలో అమ్మడు తనలో బ్యూటీని మరోసారి హైలైట్ చేసింది. క్లోజప్ షాట్ లో రుహానీ హాట్ ట్రీట్ కి పడిపోవాల్సిందే. మత్తెక్కించే చూపులతో హృదయాల్ని కొసేస్తుంది. అమ్మడి ముస్తాబైన విధానం..నెక్ పై అందమైన నెక్లెస్ తో మరింత అందంగా కనిపిస్తుంది. క్లీవేజ్ బ్యూటీతో కాకలే రేపుతుంది.

# ఓటీటీలో అందరూ హీరోలే

ఓటీటీ అందుబాటులోకి వచ్చాక ఎంటర్ టైన్ మెంట్ తీరు మారిన సంగతి తెలిసిందే నవతరం ప్రతిభావంతులు వాటి ద్వారా వెలుగులోకి వస్తున్నారు. డే బై డే ఓటీటీ అంతంకంతకు అప్డేట్ అవుతుంది. దాంటో పాటు ఆదరణ కూడా రెట్టింపు అవుతుంది. తాజాగా ఓటీటీ కంటెంట్ని ఉద్దేశించి బాలీవుడ్ బ్యూటీ ఆతిది రావు హైదరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ ప్లాట్ ఫాం అందుబాటులోకి వచ్చాక నటీనటులు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. సినిమాలే చేయాలి అన్న నిబంధన తొలగిపోయింది. ఒకప్పుడు సినిమా అనేది బలంగా కనిపించేది. కానీ ఇప్పడా ప్రభావం పెద్దగా లేదు. సినిమా లేకపోతే ఓటీటీ ఆప్షన్ ఉందిగా అన్న ధీమా ఔత్సాహికుల్లో కనిపిస్తుంది. థియేటర్లో వచ్చే సినిమాలో ఒక్కరే హీరో ఉంటారు. కానీ ఓటీటీలో అంతా హీరోలే. ఎవరికి వారే హీరో పాత్రలు పోషిస్తుంటారు. నాకు ఈ రెండు మాధ్యమాలు ఇష్టమే. కానీ సినిమాలకంటే ఓటీటీలోనే మంచి కంటెంట్ అందుబాటులో ఉంటుంది అన్నది వాస్తవం. వ్యక్తిగతంగా ఓటీటీ కంటెట్కి బాగా కనెక్ట్ అవుతున్నాను. ఇవి ప్రేక్షకుల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. 'హీరామండి' కూడా త్వరలో ఓటీటీలోనే రిలీజ్ అవుతుంది. మంచి సిరీస్ ఇది. వాస్తవ జీవితాల్ని ప్రతిబింబిస్తుంది. నా అభిమాన దర్శకుడు కూడా సంజయ్ ఆయన సినిమాలో పాత్రలు ఎంతో బలంగా కనిపిస్తాయి. అలాంటి పాత్రలు సృష్టించడం ఆయనకే సాధ్యమైంది. 'పద్మావత్' లో నటించా. మళ్లీ ఆయనతో కలిసి పనిచేయాలని ఉంది. ఆ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను' అని అన్నారు.